AUM SRI SAI RAM

SRI SATHYA SAI SEVA ORGANISATIONS
TELANGANA

P Venkat Rao
State President

: 9000 511 567
: saipvrao246@gmail.com

**Cir.No.52/2021/SP/TS** **Date: 23-11-2021**

# ప్రశాంతి నిలయ సేవలు

**(తేది: 08-01-2022 నుండి 15-01-2022 వరకు)**

జిల్లా అధ్యక్షులు మరియు కార్యనిర్వాహక అధ్యక్షులకు,

ఆత్మీయ సాయిరాం!

మన ప్రియతమ భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి దివ్య అనుగ్రహ ఆశీస్సులతో మరియు వారి అపార కృపతో స్వామివారి దివ్యసన్నిధి ప్రశాంతినిలయంలో మనము సేవలు చేసుకునే అవకాశం జనవరి 8 వ తేదీ నుండి జనవరి 15 వ తేదీ వరకు లభించినది.

కావున ఇప్పటి నుండే సేవాదళ్ సభ్యులను సమాయత్తము చేయవలసినదిగా మనవి చేస్తున్నాను. ఈ క్రింది సూచనలను దృష్టిలో ఉంచుకొని సేవాదళ్ సభ్యులను పంపించవలెను.

1. *18 సం. నుండి 65 సం. మధ్యవయస్సుకలవారై ఉండవలెను.*
2. *a) ఎవరైనా ప్రశాంతి నిలయం రెగ్యులర్ సేవాదళ సభ్యులైన వారు రెండు డోసుల వాక్సినేషన్ చేయించుకున్న సర్టిఫికేట్ ఉంటే వారికి 75 సంవత్సరముల వరకు వయస్సు ఉన్నప్పటికీ వారికి సేవకు అవకాశము కలదు. b) వారికి ఎటువంటి దీర్ఘకాలిక వ్యాధులు అనగా దమ్ము, అదుపులో లేని షుగర్ వ్యాధి మరియు బి.పి., కిడ్నీ, గుండె జబ్బులు ఉండరాదు. c) ఒకవేళ ఏదైనా వ్యాధి ఉన్నాకూడా జిల్లా / కార్యనిర్వాహక అధ్యక్షులు వారికి తగు జాగ్రత్తలు తీసుకొమ్మని మరియు వారు అవసరమైన మందులు దగ్గర ఉంచుకొమ్మని చెప్పి పంపవలెను.*
3. *జిల్లా / కార్యనిర్వాహక అధ్యక్షులు సేవాదళ సభ్యులయొక్క ఆరోగ్యమును విచారించి సేవలకు పంపించవలెను.*
4. *60 సంవత్సరములు దాటిన వారు 2 డోసుల వాక్సినేషన్ మరియు 45 నుండి 60 సంవత్సరముల వరకు ఉన్నవారు కనీసము ఒక్క డోసు వాక్సినేషన్ చేయించుకున్నవారై ఉండాలి.*

5. ఎట్టి పరిస్థితులలో కూడా 18 సంవత్సరముల లోపు ఉన్న సేవాదళ సభ్యులను సేవకు పంపించకూడదు. ఒకవేళ పంపినచో వారిని సేవలలో తీసికొనక తిరిగి పంపించబడును.
6. గర్భవతులు, చంటిపిల్లల తల్లులు మరియు వారిపై ఆధారపడ్డ పిల్లలు కలవారికి సేవకు అనుమతి లేదు.
7. రెండు కర్రలపై ఆధారపడి నడిచే వికలాంగులు మరియు చక్రాల కుర్చీపై ఆధారపడేవారిని సేవకు అనుమతించరు.
8. దృష్టి సరిగా లేనివారిని కూడా సేవకు అనుమతించరు.
9. ఎవరికైనా కరోనా పాజిటివ్ వచ్చి చికిత్స తీసుకున్నవారు నెగెటివ్ రిపోర్ట్ వచ్చిన 90 రోజుల తరువాతనే సేవకు అనుమతించబడును.
10. సేవకు వచ్చునపుడు ఐ.డి కార్డ్ మరియు స్కార్ఫ్ వెంట తెచ్చుకొనవలెను.
11. వీలైనంత వరకు యువతకు ప్రాధాన్యత ఇవ్వగలరు.
12. సేవకు వచ్చు ప్రతి సేవాదళ్ సభ్యులు వారివెంట ఆధార్ కార్డ్ జిరాక్స్ కాపీని తెచ్చుకొనవలెను.
13. సేవకు వచ్చు సేవాదళ్ సభ్యులు తగు ఆరోగ్య జాగ్రత్తలు తీసుకుంటూ, (మాస్క్ ధరించుట, శానిటైజర్ వాడుట మొ.) ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా ఎక్కువగా బయటకు వెళ్ళకుండా స్వీయ నియంత్రణ పాటించవలెను.
14. పురుష సేవాదళ సభ్యులు తెల్ల దుస్తులు మరియు మహిళా సేవాదళ సభ్యులు చీర లేదా సంప్రదాయ దుస్తులు ధరించవలెను.
15. సేవకు వచ్చే సేవాదళ్ సభ్యులు తప్పనిసరిగా **SAI CONNECT Mobile App** ద్వారా రిజిస్టర్ అయి ఉండవలెను.
16. సేవాదళ్ రిపోర్ట్ చేయవలసిన తేది: **07-01-2022** ఉదయము **9.00** గంటలకు మరియు తిరుగు ప్రయాణము తేది: **15-01-2022** సాయంకాలము **4.00** గంటల తరువాత.

భగవానుడు మనకు దయతో ప్రసాదించిన సేవా భాగ్యమును సద్వినియోగ పరచుకొనుటకు రాష్ట్ర బాధ్యులు, జిల్లా / కార్యనిర్వాహక అధ్యక్షులు, జిల్లా బాధ్యులు, సమితి/భజన మండలి కన్వీనర్లు, యువత, బాలవికాస్ గురువులు ప్రతి ఒక్కరూ సేవలో ప్రత్యక్షముగా పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని విజ్ఞప్తి చేస్తున్నాను.

ప్రతి జిల్లా / కార్యనిర్వాహక అధ్యక్షులు, సేవాదళ్ సమన్వయ కర్తలు తమకు కేటాయించిన సంఖ్యను పంపవలెను. ఈ క్రింద బ్యాచుల వారిగా మరియు జిల్లాల వారిగా కేటాయించిన సేవాదళ సభ్యుల సంఖ్యా పట్టికలు ఇవ్వబడినవి.

**మిగతా వివరములకు పురుషులు శ్రీ కె.అశోక్ రెడ్డి సెల్:9177072807 (రాష్ట్ర పురుష సేవా విభాగ సమన్వయకర్త) గారిని, మహిళలు శ్రీమతి కె.గీతాపావని సెల్:9908300199 (రాష్ట్ర మహిళా సేవా విభాగ సమన్వయకర్త) గారిని సంప్రదించగలరు.**

**ప్రేమతో,**

**సదా సాయి సేవలో,**

**పి.వెంకట్రావ్**

## తేది: 08-01-2022 నుండి 15-01-2022 వరకు

## జిల్లాల వారిగ కేటాయించిన సేవాదళ సభ్యుల సంఖ్య:

| క్ర. | జిల్లా పేరు | పురుషులు | మహిళలు | ★ | క్ర. | జిల్లా పేరు | పురుషులు | మహిళలు |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | ఆదిలాబాద్ | 20 | 15 | * | 17 | భద్రాద్రి | 30 | 30 |
| 2 | మంచిర్యాల్ | 20 | 10 | * | 18 | నల్గొండ | 20 | 10 |
| 3 | కొమరంభీం | 20 | 10 | * | 19 | సూర్యాపేట్ | 20 | 5 |
| 4 | నిర్మల్ | 10 | 5 | * | 20 | యాదాద్రి | 10 | 5 |
| 5 | కరీంనగర్ | 15 | 10 | * | 21 | మెదక్ | 10 | 10 |
| 6 | జగిత్యాల్ | 15 | 10 | * | 22 | సిద్దిపేట | 25 | 30 |
| 7 | పెద్దపల్లి | 10 | 10 | * | 23 | సంగారెడ్డి | 30 | 30 |
| 8 | సిరిసిల్ల | 5 | 10 | * | 24 | గద్వాల్ | 5 | 5 |
| 9 | నిజామాబాద్ | 30 | 30 | * | 25 | మహబూబ్ నగర్ | 40 | 30 |
| 10 | కామారెడ్డి | 20 | 10 | * | 26 | వనపర్తి | 20 | 15 |
| 11 | వరంగల్ (అర్బన్) | 20 | 30 | * | 27 | నాగర్ కర్నూల్ | 50 | 15 |
| 12 | వరంగల్ (రూరల్) | 30 | 30 | * | 28 | రంగారెడ్డి | 60 | 40 |
| 13 | భుపాలపల్లి | 50 | 30 | * | 29 | హైదరాబాద్ | 60 | 60 |
| 14 | మహబూబాబాద్ | 10 | 10 | * | 30 | వికారాబాద్ | 20 | 5 |
| 15 | జనగాం | 5 | 5 | * | 31 | మేడ్చల్ | 60 | 60 |
| 16 | ఖమ్మం | 40 | 30 | * | | | | |
| | | | | | | మొత్తము సభ్యులు | 780 | 605 |

| | |
|---|---|
| పురుష సేవాదళ్ | 780 |
| మహిళా సేవాదళ్ | 605 |
| మొత్తము సభ్యులు | 1385 |